# కొత్తగా అత్తారింటికి

వాలు కుర్చీలో పడుకుని వాల్చి మగతగా కళ్ళు మూశాడు ప్రకాశం. ఇంతలో "పోస్ట్!" అని బయటనుండి కేక వినపడింది. గబగబా లేచి పుత్తరం అందుకున్నాడు.

"చిరంజీవి ప్రకాశానికి మీ మామయ్య ఆశీర్వదించి వ్రాయు విషయములు.

ఇక్కడ అంతా క్షేమము. నీ క్షేమము తెలుపగలవు. నీవు బాగా చదువుకుంటున్నావని తలుస్తున్నాను. దసరాపండుగ రెండు మూడు రోజుల్లో వస్తున్నది. నీవు తప్పకుండా పండుగకు రావలసినది. నీరాకకొరకు ఎదురు చూస్తున్నాము. ఇట్లు,

వెంకట్రామయ్య."

ప్రకాశానికి నిరుడు వేసంగి సెలవుల్లో పెళ్లయింది. భార్య ఇంకా కాపురానికి రాలేదు. తను మొదటగా పండగ పిలుపు అందుకున్నాడు. అందులోనూ క్రొత్తగా పండక్కి వెళ్లటం. ప్రకాశం ఆ పుత్తరాన్ని చదువుకుంటూ ఊహాలోకంలో విహరిస్తున్నాడు. "రేపు ఉదయం బండికే గుంటూరు వెడతాను. రిక్షా దిగి లోపలకు పోగానే ముందుగా మామగారు పలకరించి "కులాసా" అని అడుగుతారు. "కులాసాయేనండీ" అంటాను. ఇంతలో గోపీ పరుగెత్తుకుంటూ వచ్చి కాళ్లకు నీళ్లందిస్తాడు. కాళ్లు కడుక్కొని కూర్చోగానే కొంటె మరదలువచ్చి చిలిపి కబుర్లు చెపుతూ పకాపకా నవ్వుతుంది. నేనుకూడా మా మరదల కొంటె ప్రశ్నలకు కొంటె సమాధానాలు చెపుతాను. నేనింత సరదాగా వుంటున్నా నా కళ్ళు మాత్రం సుధకోసం వెదుకుతూనే వుంటయ్. ఇంకా కాపరానికి రాలేదాయె. అందుకని ఆమె దర్శనమే బంగారమై పోతుంది కాబోలు! ఒంటరిగా ఎప్పుడయినా ఏ సందులోనయినా కనిపించకుండా వుంటుందా? అథవా అలాకనిపించదే అనుకుంటాను. ఎప్పుడైనా పనివుండి కనీసం పొరపాటునయినా నేను నిద్ర పోతున్నప్పుడు (నిద్రపోతున్నట్లు నటిస్తాననుకోండి) నా గదిలోకి రాక పోతుందా! అప్పుడు నెమ్మదిగా లేచి ఆమె జడ పుచ్చుకొని అలా బుగ్గ గిల్లుతాను"——.

ప్రకాశం వులిక్కిపడి వెనక్కి తిరిగి చూశాడు. ముఖుపకాపకానవ్వుతూన్నాడు.

"ఓరి నీ! ప్రక్కనున్న మనిషి ఆడోమగో తెలుసుకోకుండా అమాంతం నా బుగ్గ గిల్లిపెటావ్. నిజంగా నీవి పులిగోళ్ళురా. పోనీ నీవే చూడు! నా బుగ్గ ఎంతగాటు పడిందో. నీగోటి ధాటీకి నేనే హడలి పోయానే. నీ గోళ్ల ప్రభావం మీ యావిడెలా భరిస్తుందో" ఇంకా నవ్వుతూనే వున్నాడు.

"ఏడిశావ్ లేవోయ్. వెర్రినవ్వు నీవునూ" అన్నాడు ప్రకాశం.

"అవునుగాని తమరిప్రయాణమెప్పుడూ?"

"రేపు పదిగంటల ఎక్స్‌ప్రెస్‌కురా"

"అవున్లే యీ కొత్తల్లుళ్ళకు సాధారణ ప్యాసింజెర్సు పనికిరావు. ఎక్స్‌ప్రెస్ అయితే శరవేగంతో వెళ్ళి అత్తగారింట్లో పడేస్తుంది కదూ!" అన్నాడు నవ్వుతూ.

## —— తగవత్కుమార ——

"అబ్బ ఆపరా మరీ నీ హాస్యంతో చచ్చి పోతున్నాను!" అన్నాడు.

"మంచిది నాయనా! సుఖంగా వెళ్ళిరండి క్రొత్తల్లుడు గారూ! అన్నట్లు క్రొత్తగా పండక్కి వెళ్లటం కదూ! కొస్త ఘనంగా అవీ యివీ మేపుతారు. జాగ్రత్తరోయ్. తేరగా వచ్చినవికదా అని ఓవర్ లోడ్ చేశేవ్ సుమా! అజీర్తి చేస్తుంది." పొట్టపగిలేలా నవ్వుతూ అన్నాడు.

"అబ్బబ్బ! ఇకవూరుకోరా నీపరిహాసానికి మరీ దరీదాపూ లేకుండా పోతూంది" అన్నాడు.

"సంతోషించారుగాని; అవతల కాలేజీ టైమవుతుంది, త్వరగా తెముల్చుకొని బయట పడు" అన్నాడు.

## 2

రిక్షాదిగి ప్రకాశం లోపలకు వెళ్లాడు. ఇంతలో గోపీ "నాన్నా! బావొచ్చాడు!" అంటూ కేక వేశాడు.

"ఏరా గోపీ ఈయేడయినా పరీక్షలు సరిగా వ్రాశావా?" అన్నాడు.

"బాగానే వ్రాశాను బావా! అక్టోబరులో తప్పకుండా ప్యా అన్నాడు.

ఇంతలో మామగారు వస్తూ-"వ రావటం? అరే! కాళ్లకు నీ గుమ్మంలోనుంచే మాట్లాడుతున్నా లోపలకువెళ్లు. అమ్మాయ్ నీళ్లు తీ అని కేకవేశారు. ఇంతలో (ప్రకాశం మరదలు) వచ్చి కా దించింది.

భోజనాలయిపోయాక తీరి పేపరు చదువుకుంటున్నాడు ప్ర పేపరుచూస్తున్నాడే కాని నిజ దృష్టంతా పేపరువైపులేదు. వైపు పరుగిడుతుంటే చూపులు కోసం ఎదురుచూస్తున్నయ్.

ఎక్కడైనా పొరపాటునయినా మనిమెరుస్తుందేమోనని వొయ్యేక చూశాడు. ప్చ్! అదీ లాభంలేక పోనీ యీ ఆడవాళ్ళకు తలుపు సందుల్లోనుంచి చూడటం కదా! అలానయినాకనపడుతుంటే రిక్కరించుకొని చూశాడు. "అబ్బ! ఎంత గగనమైపో దర్శనం. కొస్త అలా ఓర చూసి చిన్న చిరునవ్వు పారేసి మనసుకు ఎంత సంతోషంగా ఒక్కసారి తళుక్కుమని మె సొమ్మేంపోయిందో!" అని యా గానంలో విహరిస్తూ కూర్చుం

ఇంతలో ఏదో బ్రహ్మాండం గోపీ వూడిపడ్డాడు. వచ్చినవా నోరుమూసుకుని కూర్చోవాల, లాగా ఏదో వాగుతుంటే తనకూ కుండా వుండటం తప్పలేదు. తున్నాడు ఏదో సమాధానం చెప్తు కాని కళ్ళు తలుపు సందులవైపూ, బంధాలవైపూ దృష్టిమరల్చిచూస్తు

ఇంతలో సుధ ధడాలున వచ్చింది. భర్తను చూడగానే వెనక్కి తిరిగి లేడిలా పరుగెత్తింది. గుండెలు నిలువునా జారిపోయా

ఛాన్సు! థండర్‌ఫుల్ ఛాన్సు తప్పిపోయింది.

"వెధవగోపీగాడు ఇక్కడతగలడ్డాడుకాని లేకపోతే సుధ ఇక్కడికి రాకపోయిందా. ఒకవేళ సుధ లోపలకురాకపోయినా నేనే వెళ్ళి పట్టుకోకపోయానా? అలా ఒంటిగా కనపడినపుడు నేను మాత్రం విడిచిపెడుతానా? ఛీ! ఈ శనిగ్రహంగాడు ఇంకా ఎంతసేపు పట్టుకుంటాడో. వదిలిపెట్టేటట్లు లేదు" అని విసుక్కున్నాడు మనసులో. గోపీగాడు తనవెంతకూ వదిలిపెట్టక పోయేసరికి ప్రాణం విసిగి—"ఏరా! పోయి పాఠాలు చదువుకోరాదూ. ఎందుకీ చెత్తా కానీ కబుర్లూ" అన్నాడు విసిగి.

"పాఠాలకేంలే బావా! ఎప్పుడూ చదువుతున్నవేగా. కులాసాగా నాలుగుకబుర్లు చెప్పుకుందాంలెద్దూ" అంటూ మళ్ళీ కబుర్లలోకి దిగాడు. ప్రకాశానికి ఒళ్ళు మండింది. ఇంతలో మామగారు గోపీని కేకవేశాడు. గోపి తుర్రుమని లోపలకు పరుగెత్తాడు. "అమ్మయ్య! వదిలిపోయింది పీడా" అని సంతోషపడ్డాడు.

ఇంతలో మరదలుపిల్ల గబగబా పరుగెత్తుకుంటూవచ్చి బావ చెవిలో రహస్యం వూదింది. మరదలుపిల్ల మాట వినగానే ప్రకాశంముఖం చాటంతయింది. మరదల్ను ఎత్తుకుని ముద్దు పెట్టుకున్నాడు.

"ఎక్కడుందీ మీ అక్క?" రహస్యంగా అడిగాడు.

"ఆ ఎదురుగా కనపడేగదిలో వుంది బావా! నిన్ను రమ్మంటోంది" అంది.

"ఆ! నిజంగానా!" అంటూ మొహం ఇంతజేసుకొని నెమ్మదిగా మరదలువెంట బయలుదేరాడు. ప్రకాశం నెమ్మదిగా గది దగ్గరకు వచ్చి తలుపుతట్టాడు. కాని తలుపు తీయలేదు. "ఓహో నీపని యిట్లావుందా" అనుకుంటూ తానే నెమ్మదిగా తలుపు త్రోసి లోపలకు అడుగుపెటాడు, "ఇందాక తప్పించుకుపోయావ్. మరి యిప్పుడెక్కడికి పోతావ్!" అంటూ. లోపలకుపోగానే ప్రకాశంగుండె నిలువునా నీరయిపోయింది. అక్కడ మామగారు కూర్చుని సంధ్య వార్చుకుంటున్నారు.



"అరి భడవా! మరదలుపిల్ల ఎంతమోసం జేసింది!" అని ఆశ్చర్యపోయాడు. ఇంతలో మామగారు—

"ఏమిటి నాయనా!" అని అడిగారు.

"అబ్బే ఏమీ లేదండీ. గోపి ఇక్కడున్నాడా" అన్నాడు.

"లేదు ముందుగదిలో వున్నట్లున్నాడు!" అన్నాడు.

"సరేలెండి!" అంటూ బయటపడ్డాడు. మామగారు ముసిముసినవ్వులునవ్వుకున్నాడు మరదలుపిల్ల ఎంత తెలివిగా తనను మోసంచేసింది అని కొంచెం కించపడ్డాడు. బయట మరదలు చప్పట్లు చరుస్తూ పకపకా నవ్వుతోంది. బావ తండ్రి గదిలోనుంచి బయటకొస్తుంటే. మరదలుతోపాటు మధ్య గదిలోనుంచి రెండోగొంతుకూడా పకపకా నవ్వటం స్పష్టంగావినిపించింది ప్రకాశానికి.

ఆ సాయంత్రం ఏమీతోచక డాబామీదికి వెళ్ళి అటూ యిటూ పచార్లుచేయటం సాగించాడు. బావ డాబామీదికి వెళ్ళటం మరదలు చూసింది. ఈసారి అక్కయ్యను ఏడిపించాలి అని నవ్వుకుంటూ గబగబా దొడ్లోకి వెళ్ళింది. "అక్కా! అక్కా! ఇంకా ఇక్కడేంచేస్తున్నావే" అంటూ పెద్దగా అరిచింది.

"ఏంటమ్మా ఏం మునిగిపోయిందనీ అలా కేకలూ, బొబ్బలూ పెడుతున్నావ్ ఇల్లెగిరిపోయేటట్లు"—అంది సుధ.

"డాబామీద ఒడియాలు ఎండబెట్టి రమ్మని అమ్మ ఇందాకటినుంచీ కేకలు వేస్తుంటే ఏమిటమ్మా యీ పరధ్యానం? బావ వచ్చాడనా, ఖులా మారిపోయావ్.

# ★ కొత్తగా అత్తారింటికి ★

నీ బావనెవరూ ఎత్తుకుపోర్లేమ్మా, పద పద!" అంది.

"ఒసేవ్ నీ పరాగం మరీ మితిమీరి పోతోంది" అంటూ చెల్లెల్ని మొట్టికాయ వేసి ఒడియాలు తీసుకొని డాబామీదికి బయలుదేరింది. చెల్లెలుకూడా నెమ్మదిగా మేడమెట్లదాకా వచ్చి చిరునవ్వు నవ్వుతూ నుంచుంది.

డాబాఎక్కి ఒడియాలు క్రిందపెట్టింది. వెనక్కు తిరిగిచూసేసరికి ప్రకాశం పచార్లు చేస్తూ కనిపించాడు. సుధ గుండె గుభేలు మంది. "ఓసి దీనిదుంప ఇనురెటూ ఎంత మోసం చేసింది. ఇందుకనా ఒడియాలు ఎండబెట్టమని నన్ను పురమాయించింది," అనుకుని నెమ్మదిగా క్రిందికి దిగబోయింది. ప్రకాశం ఎప్పుడో సుధ పడుతున్న అవస్థను చూశాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలెనని ఎప్పుడో నిశ్చయించుకున్నాడు. సుధ ఆయన్ను చూసి చూడనట్లు నటించి నెమ్మదిగా జారుకోబోయింది. ఇంతలో ప్రకాశం ఆమె జడపుచ్చుకొని వెనక్కులాగాడు. సుధ బిక్కచచ్చిపోయి నుంచుంది. సిగ్గుతో మాట పెగిలిరావటంలేదా క్రొత్త పెళ్ళికూతురికి. ఏమి మాట్లాడించవలెనో తెలియక మైకంలో పడిపోయాడా పెళ్ళికొడుకు.

"ష్! ఒదలండి" అంది సుధ.

"ఊహూ వదలను ఏంచేస్తావేంటి?"

"నాన్నను కేకేస్తా, నా......" అని ఆగిపోయింది.

"ఊ ఆగావేం. మీ నాన్నను పిలు" అన్నాడు నవ్వుతూ.

"అబ్బ వదలండీ. ఎవరైనా చూస్తారూ" అంది.

"చూడనీయి. ఏం కేసుపెడతారా?" అన్నాడు నవ్వుతూ.

"ఆ! ఇలాఐతే మీపై

తాను!"

"ఓసిదొంగా!" అంటూ ఆ

చిటిక వేశాడు. ఆమె నెమ్మదిగా

నవ్వింది.

"అదిగో అమ్మ వస్తుదిం!" అ

"ఎక్కడా?" అంటూ ఆమె

శాడు. సుధ పకపకా నవ్వుతూ

ఆయన చేతుల్లోనుంచి తప్పించు

తుర్రుమంది. ఆ రోజంతా

ఒకటే గోలచేసి ఏడ్పించింది.

పండగ వెళ్ళిన మర్నాడు

వదలేక బయలుదేరాడు. ప్రకా

మవుతుండగా మామగారు

మాసంలో ముహూర్తం నిశ్చ

తొందరలోనే ఆ శాస్త్రకార్యం

సుధ అటు ఇటూ వస్తూ

నీకేమయినా ఇబ్బంది వుందా

అన్నాడు.

ప్రకాశం ఒక్కసారి ఆ

"అబ్బే! మీ ఇష్టమండీ!" అన్నా

బండి ఎక్కుతుండగా సుధ

తిరగటం తాను స్పష్టంగా

ఇంతలో మరదలు గబగబా ప

వచ్చి "బావా! నీ హేండ్

పోయావ్!" అంటూ తెచ్చి ఇ

"మా మరదలు మహామంచిది.

మెచ్చుకున్నాడు. ఇంతలో గో

తీసుకొచ్చి బండిలో పెట్టి "వస్తా

అన్నాడు.

"ఇంటికి వెళ్ళగానే వుత్తరం

నాయనా!" అన్నారు మామగా

హేండ్ బ్యాగ్ విప్పాడు. అం

గారెముక్కలు కూర్చివున్నయ్.

దలు మోటుసరసం చూచేసరికి

నవ్వు వచ్చింది. మరదలు పకపకా

గారెముక్కల్ని క్రిందగుమ్మరిం

మరదలా! నీ కొవ్వును అ

చూస్తాగా" అంటూ గు

ఎక్కాడు.

మామగారు ఇంత త్వరగా

పెట్టించటానికి కారణమేమిటా

చించాడు. ఛటుక్కున గుర్తుక

తాను నిన్న డాబామీద చేసిన

సంగతి తెలిసి ఇక తొందరపడక

లేదనే, ఇంత త్వరగా ముహూ

చాడు. అదీ ఒకందుకు తనమం

బండివాడు స్టేషను వచ్చిందని

దాకా ప్రకాశం ఊహాపథంలో

పోయాడు.


